## భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి : భూబాధితులు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 21,ప్రభాతవార్త:** తమ భూములు ఆక్రమించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భూబాధితులు బుధవారం విలేకరుల సమావేశంలో అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని కొర్రెములకు చెందిన మెట్టు ఆంజనేయులు, హరికృష్ణ, శ్రీశైలం, బాలకృష్ణలు విలేకరులతో మాట్లాడుతూ 334, 335, 337,338,339,340 తదితర నెంబర్లలో గల భూమి దాదాపు 12 ఎకరాలు మెట్టు వెంకయ్య, అచ్చయ్య, నర్సింహలకు చెందినది కాగా నర్సింహకు చెందిన 4 ఎకరాలు జడిగే రమేశ్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. తమకు వారస్వతంగా వచ్చిన భూమి పార్టీసీన్ కాలేదని తెలిపారు. పార్టీషన్ కాకుండానే కొనుగోలు అందులో ఫంక్షన్ హాలు నిర్మించాడని తెలిపారు. ఇందులోనే మరో రెండు ఎకరాల భూమి అక్రమించుకున్నాడని తెలిపారు. తమకు చెందిన భూములు ధరణి రికార్డుల్లో వస్తున్న తమను భూములు అమ్ముకోకుండా కేసులు పెడుతూ భాయభ్రాంతులకు గురిచేస్తున్నాడని తెలిపారు. తమ భూములు లాక్కుని తమను ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## శాంతి భత్రలకు విఘాతం కలిస్తే కఠిన చర్యలు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

సోషల్ మిడియాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేటటువంటి పాత ఫోటోలు,వీడియోలు మెసేజ్‌లు ఫార్వార్డ్ చేసిన,షేర్ చేసిన లేక పోస్ట్ చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.బుధవారం జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ....మత విశ్వాసాలపై వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు,పోస్టులు చేయరాదని సోషల్ మీడియాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు కనిపించిన లైక్ షేర్ చయవద్దని వారి సోషల్ మీడియా వివరాలు పోలీస్ అధికారులకు తెలియజేయాలని సోషల్ మీడియా పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతందని జిల్లా సోషల్ మీడియా వాడే వారు ఈ విషయంపైన దృష్టి పెట్టాలని ప్రతి ఒక్కరూ పోలీస్ అధికారులకు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

## నేడే అమరువీరుల సంస్మరణ దినోత్సవం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలల్లో భాగంగా ఈనెల 22న గురువారం అమరుల సంస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి అమరుల సంస్మరణ కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు జారీ చేశారు.ప్రజాప్రతినిధులు,అధికారులు,ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.గురువారం జిల్లా కేంద్రంలో ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద కొత్తగా నిర్మించిన అమరవీరుల స్థూపాన్ని రాష్ట్రా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడినడ ఉదయం 9 గంగలకు ప్రారంభించనున్నారని స్థూపానికి నిండుగా పూలతో అందంగా అలకరించి పరిసరాలను అందంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు కలెక్టర్ కార్యాల సిబ్బంది అందరూ పాల్గొనాలని ఆదేశించారు.గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అమరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించి వారికి శ్రద్ధాంజలి ఘటించాలన్నారు. అనంతరం వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ స్థానిక కౌన్సిలర్లు, అధికారులతో కలిసి అమరవీరుల స్తూపం నిర్మాణపు పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అమరవీరులను గుర్తు చేసుకునేందుకు వీలుగా స్థూపాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని గురువారం మంత్రి చేతుల మీదుగా అమరవీరుల స్థూపాన్ని ప్రారంభించుకోబోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తొలతరం మలితరం ఉద్యమకారులు,ప్రజలు పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,ఆర్డీవో విజయ కుమారి, జిల్లా అధికారులు,ఆర్అండ్‌బి డీఈ శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు తెలంగాణ రైల్వే బోగీల ఎగుమతి

**-నేడు సిఎం కెసిఆర్‌చే మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం**

**-చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి వెల్లడి**



శంకరపల్లి మండలంలోని కొండకల్ గ్రామంలో మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి

**శంకర్‌పల్లి, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ కేంద్రంగా ప్రపంచ దేశాలకు రైల్వే బోగీలను ఎగుమతి చేయబోతున్నామని చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి అన్నారు. ఈ నెల 22న సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభ ఏర్పాట్లను ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన శంకరపల్లి మండలంలోని కొండకల్ గ్రామంలో మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులను, ప్రారంభోత్సవ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ కక్ష పూరితంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి సహకరించడం లేదని అన్నారు. కేంద్రం సహకరించకున్నా మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి వంద ఎకరాల భూమి కేటాయించి, నేడు ప్రపంచానికే ఎగుమతి చేసే స్థాయి రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి తెలంగాణ కేంద్రమైందని అన్నారు. కేంద్ర విభజన చట్టం ప్రకారం కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని అన్నారు. న్యాయంగా తెలంగాణకు రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించారని బిజెపిపై ఆయన మండిపడ్డారు. కనీసం ఎన్నికలకు ముందు అయినా కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలని ఆయన చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుగోపాల్, ఎమ్మార్వో నయీముద్దీన్, ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ, ఎంపిటిసి బద్దం సురేందర్‌రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, మార్కెట్ కమిటీ డైరక్టర్ నవీన్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాగి జావలో ఎన్నో పోషకాలు

**- రాగి జావను మట్టి గ్లాస్‌లో అందించాలి : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



రాగి జావను సేవిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, జూన్ 21, (ప్రభాతవార్త) :**

ప్రభుత్వం విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండి ఉత్తమ విద్యాను అభ్యసించాలనే లక్ష్యంతో ఎన్నో పోషకాలు కలిగిన రాగి జావను విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం కాశిరెడ్డిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందించే రాగి జావను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సేవించారు. అనంతరం ఆయన రాగిజావ గురించి మాట్లాడుతూ... విద్యార్థులకు అందించే రాగి జావలో ఎన్నో పోషకాలు ఉంటాయని, విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండటానికి దోహదపడుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో ఈ రాగి జావ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రాగి జావను విద్యార్థులకు ప్లాస్టిక్ గ్లాస్‌లో కాకుండా మట్టి గ్లాస్‌ల్లో అందించే విధంగా చూడాలని గ్రామ సర్పంచి హీనాశంకర్‌కు సూచించారు. ప్లాస్టిక్ వాడకం మంచిది కాదని విద్యార్థులు ఎంత మంది ఉన్నారో అన్ని మట్టి గ్లాసులను అందుబాటులోకి తీసుకురావాలని, ప్రతి విద్యార్థికి వాటిలోనే అందజేయాలని అన్నారు. మట్టి గ్లాస్‌లో జావ తాగితే మరిన్ని ప్రయోజనాలు ఉంటాయన్నారు.



ప్రపంచ యోగా దినోత్సవాన్ని జిల్లాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు చిన్నారులు యోగాసనాలు వేసి చూపురులను ఆకట్టుకున్నారు

# తెలంగాణలో విద్యారంగం ప్రగతిబాటలో నడుస్తుంది

**-కార్పొరేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**-విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి వెల్లడి**

**చేవెళ్ల, జూన్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి భాటలో నడుస్తుందని, విద్యరంగంకు అత్యధిక నిధులు మంజూరు చేస్తు ప్రభుత్వం విద్యారంగంను ముందుకు తీసుకువెళ్తున్నామన్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా రెడ్డి వెల్లడించారు.బుదవారం చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో పాఠశాల అదనపు గదులను ప్రారంబించారు. అనంతరం విద్యార్దులకు యూనిఫాం,నోట్ బుక్స్,రాగి, జావాను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా నిధులను అందిస్తున్నామన్నారు. విద్యా, ఆరోగ్యంపై సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. తెలంగాణలో విద్యపరంగా ముందు వరుసలో ఉన్నామన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు.గతంలోని ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు తరువాత ప్రభుత్వ పాఠశాలల దుస్థితి ఏ విధంగా ఉందో గమనించాలన్నారు. విద్యార్దులకు కావాల్సిన వసతులను కల్పిస్తూ నాణ్యతమైన విద్యను అందిస్తున్నామన్నారు.విద్యార్దులకు కావాల్సిన పుస్తకాలను సకాలంలోనే అందించామన్నారు.విద్యార్దులు అరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రాజ్‌కుమార్, చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లీ మాలతీ, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి,వైస్ ఎంపిపి శివప్రసాద్, ఎంపిటిసిల ఫోరం అద్యక్షుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,సర్పంచుల ఫోరం అద్యక్షుడు శివారెడ్డి,కందవాడ ఎంపిటిసి కవాలి రవీందర్, సర్పంచులు జాంగీర్, మోహన్‌రెడ్డి, నాయకులు బల్వంత్‌రెడ్డి, నరేందర్, పెంటారెడ్డి, గిరిధర్‌రెడ్డి, నర్సింలు, మర్పిల్లి క్రిష్ణారెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.



కందవాడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి,చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

# తెలంగాణ రాష్ట్రం మతసామరస్యానికి ప్రతీక



మైసిగండి మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రత్యేకపూజలు



ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న ఎమ్మెల్యే



మెథడిస్ట్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే,కలెక్టర్,తదితరులు

### కడ్తాల్ మండలంలో...

**కడ్తాల్, జూన్ 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో బుధవారం ఆధ్యాత్మిక ఉత్సవాలను పుస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా అశేష భక్తుల సమక్షంలో శ్రీలక్ష్మి గణపతి హోమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరయ్యారు. ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు అనంతరం లక్ష్మి గణపతి హోమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అద్భుతంగా ఆలయ శిల్పకళ నైపుణ్యం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా యాదాద్రి నిర్మాణం చేపట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కృషితో ఆలయాలు సరికొత్త వైభవాన్ని సంతరించుకుని ఆధ్యాత్మిక కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కమ్లి మొత్య నాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్,సిడిపిఓ సక్కుబాయి, ఇంఛార్జి తహసిల్దార్ వినోద్‌కుమార్, ఎంపిడిఓ రామకృష్ణ, వైద్యాధికారి భానునాయక్, ఆలయ ట్రస్టు ఫౌండర్ చైర్మన్ శిరోలి పంతనాయక్, ఇఓ స్నేహలత, ఆమన్‌గల్ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, రైతు సమన్వయ కన్వీనర్ జోగువీరయ్య, భాస్కర్‌రావు, సర్పంచ్‌లు తులసి రామ్‌నాయక్, గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, భూపతిరెడ్డి, ఆలయ ట్రస్టు సభ్యులు ఆర్పీ భాస్కర్, అరుణ్, ముఖ్య అర్చకులు అమూల్యపతి వేదపండితులు, మాదారం యాదగిరి, సంతోష్‌కుమార్, శర్మ, ఆలయ సిబ్బంది కల్వకుర్తి, వెల్దండ, తలకొండపల్లి, కడ్తాల్, ఆమనగల్లు, మాడుగుల మండలాల అధికారులు, గ్రామాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### కొత్తూర్ మండలంలో...

**కొత్తూర్, జూన్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలో భాగంగా జెపి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం మతసామరస్యానికి ప్రతీక ముస్లీం సోదరులకు ప్రభుత్వ సంక్షేమాలు షాదీముబారక్, ఇమామ్లా, రంజాన్ తోఫా వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో మైనార్టీ కార్పోరేషన్ చైర్మెన్ ఇతియాస్, జిల్లా జడ్పీ వైస్ చైర్మెన్ ఈట గణేష్, ఇంచార్జీ ఎంపీపీ శోభలింగంనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్‌యాదవ్, సర్పంచ్ అజయ్‌నాయక్, బీఆర్ఎస్ మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు వద్దే మహేష్, నరసింహా, రాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

### వికారాబాద్ జిల్లాలో..

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మానసిక ప్రశాంతతకు ఆధ్యాతికం ఎంతగానో దోహదపడుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి దినోత్సవాలలో భాగంగా బుధవారం అనంతపద్మనాభ స్వామి దేవాలయం,మెథడిస్ట్ చర్చ్,ఎన్నేపల్లి మజీద్ నిర్వహించిన ఆధ్యాతిక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు రామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్‌లతో కలిసి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సర్వమత ప్రార్ధన కార్యక్రమాల్లో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కులాలు మతాలకు అతీతంగా అందరిని సమానంగా పరిగణీసూనత రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు.అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మత విశ్వాసాలను కాపాడుతూ గౌరవిస్తూనే అందరికి సమాన అవకాశాలను కల్పిస్తుందన్నారు.ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమాల్లో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సుధారాణి,ఆర్డీఓ విజయ కుమారి, కౌన్సిలర్లు పుష్పలత రెడ్డి,అనంత రెడ్డి,గోపాల్,దేవాలయ శాఖ ఈవో నరేందర్,మెథడిస్ట్ చర్చ్ జిల్లా సూపరింటెండెంట్ జాన్ విక్టర్,పాస్టర్లు, శైలేష్,పవన్‌లతో పాటు వివిధ మతాల మత పెద్ద,ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనుల బిల్లులు అందక ఇబ్బందులు

**-ఎంసిపల్లి మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆందోళన**

**-కూలీలకు బిల్లులు చెల్లిస్తేనే హరితహారం మొక్కలు నాటుతాం**

**-కొల్తూర్‌లో మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీకేజీలతో వృధాగా నీరు అధికారులు పట్టించుకోరా..వాగ్వివాదం**



మూడుచింతలపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపిపి వి.హారికమురళీగౌడ్, వైస్ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ,తహసీల్దార్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బంది

**శామీర్‌పేట, జూన్ 21, ప్రభాతవార్త**

వివిధ గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్) కింద పలు అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ వాటికి బిల్లులు సకాలంలో అందక ఆర్థికంగ ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు, పనులు చేయాలన్నా ఎవరు ముందుకు రావటం లేదని పలువురు ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎన్ఆర్ఇజిఎస్ పనుల బిల్లులు వెంటనే చెల్లించాలని, వాటిని చెల్లిస్తేనే ఈ సారి హరితహారంలో మొక్కలు నాటుతామని పలువురు సభ్యులు స్పష్టం చేశారు. అదే విధంగ సిఎం కెసిఆర్ దత్తత తీసుకున్న లక్ష్మాపూర్ గ్రామంలో ఏళ్ల గడుస్తున్నా రెవెన్యూ సమస్యలు మాత్రం పరిష్కారం కావటం లేదని ఆ గ్రామ సర్పంచు,ఎంపిటిసి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మందికి పట్టాదారు పాసుబుక్స్ రావాల్సి ఉన్నట్లు ఆ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు తహసీల్దార్ వాణిరెడ్డి దృష్టికి సభలో తెచ్చారు. కొల్తూర్‌లో మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీకేజీలతో నీరు వృధాగ వెళ్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వి.హారికమురళీగౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఆ సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై సభ్యులు చర్చించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంకు మండల స్థాయి అధికారులు విద్యుత్, ఇజిఎస్ సంబంధిత మరి కొందరు రాకపోవటం పట్ల సర్పంచులు,ఎంపిటిసిలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ సర్వసభ్య సమావేశంకు అధికారులు రాకుంటే సమస్యలు, పనుల గురించి కిందిస్థాయి అధికారులు వస్తే ఎలా పరిష్కారం అవుతాయని అన్నారు. ఎంపిడిఓ వత్సలదేవి స్పందిస్తూ సర్వసభ్య సమావేశాలకు ఖచ్చితంగ మండల స్థాయి అధికారులు వివరాలతో ఖచ్చితంగ హాజరుకావాలని, ఇక సిబ్బందిని పంపవద్దని స్పష్టం చేశారు. ఎన్ఆర్ఇజిఎస్ పనుల బిల్లులు పెండింగ్‌లో ఉండటం, కూలీలకు కూడ సకాలంలో రూపాయలు అందక ఆ ఇజిఎస్ పనులకు కూలీలు ముందుకు రావటం లేదని పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు ఆవేదన వ్యక్తం చేశారు. కొల్తూర్‌లో మిషన్‌భగీరథ నీరు పైప్‌లీకేజీలతో నీరు వృధాగ వెళుతుందని సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన అధికారుల స్పందన లేకపోవటం దారుణమని వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచు ఎన్.శిల్పయాదగిరిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల స్పందన సరిగ్గా లేకపోవటంతో ప్రజాప్రతినిధులకు,అధికారుల మధ్య వాగ్వివాదం జరిగింది. కేశవరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు రికార్డులు జరగటం లేదని ఎంపిటిసి జి.హన్మంతరెడ్డి సంబంధిత ఎఇని ప్రశ్నించగ తన వద్ద పెండింగ్‌లో ఏమి లేవని అనటంతో మీరు గ్రామపంచాయతీకి వస్తే పెండింగ్ రికార్డుల పనుల వివరాలు తెలుస్తాయని ఆయన అన్నారు. ఎంపిడిఓ స్పందించి ఆ గ్రామపంచాయతీకి వెళ్లి పరిశీలించాలని సమస్య ఉంటే పరిష్కరించాలని ఎఇకి సూచించారు. సిఎం కెసిఆర్ దత్తత గ్రామం లక్ష్మాపూర్‌లో ఏళ్ల గడుస్తున్నా రెవెన్యూ సమస్య శాశ్వత పరిష్కారం కావటం లేదని, చాలా మందికి పట్టాదారు పాసుబుక్స్ రావాల్సి ఉందని సర్పంచు సింగం అంజనేయులు,ఎంపిటిసి నాగరాజులు పేర్కొన్నారు. తహసీల్దార్ వాణిరెడ్డి స్పందిస్తూ కొన్ని మాత్రమే ఉన్నాయని అనటంతో, సర్వే సమస్యతో చాలా ఉన్నాయని అనటంతో వివరాలు ఇవ్వాలని వారికి సూచించారు. డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ వరిధాన్యం గతంలో కన్నా ఈ సారి మండలంలోని మూడు కేంద్రాల్లో సుమారు 10కోట్ల రూపాయల వరకు వరిధాన్యంను కొనుగోలు చేశామన్నారు. కొత్తగా సొసైటీకి గోదాంను నిర్మించటం జరిగిందని, సంఘ భవనం నిర్మాణంకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఎంసిపల్లి ఎంపిపి వి.హారికమురళీగౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కరించటానికి అధికారులు స్పందించాలని, మండల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు,సిబ్బందికి దన్యవాదాలు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో వైస్ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ వత్సలదేవి, తహసీల్దార్ వాణిరెడ్డి, గ్రామాల ఎంపిటిసిలు,సర్పంచులు,సభ్యులు, పలువురు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నలుగురి రిమాండ్




వివరాలు వెల్లడిస్తున్న సిఐ రాజేందర్‌రెడ్డి.

**తాండూరు, జూన్ 21, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా తాండూరులో గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. తాండూరు పట్టణం మాణిక్‌నగర్‌కు చెందిన జాదవ్ ఆరవింద్, గొల్లచెరువుకు చెందిన అక్రమ్, చాకలి బాలు, ఇంద్రానగర్‌కు చెందిన సయ్యద్ ఆసిఫ్ నలుగురు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో కర్ణాటక రాష్ట్రం బిదర్ నుంచి గంజాయిని తాండూరుకు తీసుకువచ్చి విక్ర యించేందకు పట్టణంలోని విలియమూన్ గ్రౌండ్‌లో నలుగురు పంచుకుంటుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి సిబ్బందితో వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని స్థానిక మండల తహసీల్దార్ సమక్షంలో విచరించగా వారి వద్ద సుమారు 1కిలోకి పైగా గంజాయి లభించి నట్లు సిఐ వివరించారు. గంజాయిని స్వాదీనం చేసుకొని నలుగురిపై ఎండిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించి నట్లు వెల్లడించారు.



ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మేడ్చల్‌లో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం



గుండ్లపోచంపల్లి హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, జూన్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటిలో చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటిలోని హనుమాన్ దేవాలయంలో చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుడిగా వెంకటేష్ ప్రమాణస్వీకారం

**మేడ్చల్, జూన్ 21, ప్రభాతవార్త :** కీసర క్షేత్రగిరి రామ లింగేశ్వర స్వామి ఆలయ కమిటి సభ్యుడుగా మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామానికి చెందిన మామిండ్ల వెంకటేష్ ఎన్నికై బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కమిటి బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం గతంలోనె జరిగినా అనివార్య కారణాల వల్ల వెంకటేష్ పాల్గొనలేక పోయాడు. బుధవారం కీసర గుట్టలో జరిగి ఆధ్యాత్మిక దినోత్సవం కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సమక్ష్యంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కమిటి చైర్మన్‌తో పాటు రావల్‌కోల్ గ్రామానికి చెందిన మేడ్చల్ మండల వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్ మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్

### -ఇంటింటికి కేంద్ర పథకాలతో నాయకులు

**ఘట్‌కేసర్, జూన్ 21, ప్రభాతవార్త:** బిజెపి చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్య క్రమం గురువారం ప్రారంభిస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ శక్తి కేంద్రం 316, 317 బూతుల స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటామని శక్తి కేంద్రం ఇంచార్జ్-సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి తెలిపారు. నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, 9 ఏళ్లలో సాధించిన విజయాలను కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తారని తెలిపారు. శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు, బూతు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తప్పకుండా పాల్గొనాలని కోరారు.

## విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి



ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసిన మోదీరాందేవ్‌యాదవ్

**ఘట్‌కేసర్, జూన్ 21, ప్రభాతవార్త:**

ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయకుండా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యాదినోత్సం నిర్వహించడం సిగ్గుచేటని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో బుధవారం విద్యార్థులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు రూ.6 వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా దశాబ్ది ఉత్సవాల్లో విద్యాదినోత్సవం నిర్వహించడం సరికాదని 1,200 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో 90 శాతం సంస్థలు అధికార బీఆర్ఎస్‌పార్టీ నేతలకు చెందినవేనని ప్రభుత్వం స్కూళ్లపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఫీజు నియం త్రణ చట్టం తేకుండా ప్రైవేట్ సంస్థలకు దోచిపెడుతుందని, మెనిఫెస్టోలో ఇచ్చిన కేజీ టు పీజీ ఉచిత విద్య, నిరుద్యోగులకు రూ.3 వేల నిరుద్యోగభృతి అమలు చేయడంలో సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థులకు రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ధర్నాలు, రస్తారోకోలు చేస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిల్లా సంతోష్, బషీర్, సురేశ్, ప్రవీణ్, వీరస్వామి, మణికంఠ, సుధాకర్, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యంనంపేట్‌లో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 21, ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీ గోదా సమేత రంగనాథ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక పెంపుకు కృషి చేస్తున్న ఆలయ అర్చకులకు శాలువా కప్పి సత్కరించారు. ఆలయ అర్చకులు రఘు, లక్ష్మణ్, రవిలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్, నాయకులు నర్రీ కాశయ్య, బొక్క బుచ్చిరెడ్డి, సగ్గు రవీందర్, మీసాల రాజేశ్, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ వెళ్లనున్న బిఆర్ఎస్ నాయకులు

**ధారూర్ జూన్21,ప్రభాతవార్త :**

జూలై 5,6 తేదిల్లో సింగపూర్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ మెడిసినల్ ఫార్మాసూటికల్ సైన్స్ -23 (ఐసిఎంపి -23) సదస్సుకు ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు ఎంపికయ్యారు. వికారాబాద్ జిల్లా కేంద్రంకు చెందిన రిటైర్డ్ ఎస్‌ఏపీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్య నేతృత్వంలో వడ్ల నందు తన పరిశోధన సంబంధిత కాన్ఫరెన్స్ నుండి నందుకు ఆహ్వానం అందింది. జూలై 5,6 తేదిల్లో సింగపూర్‌లో జరిగే సదస్సులో వడ్ల నందు డా.టి వీరయ్యతో కలిసి హాజరవుతారు. ఈ అవకాశం డా.టి వీరయ్య వల్ల రావడం చాలా సంతోషం అని అన్నారు. జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.



మండల కేంద్రంలో యోగా చేస్తున్న బీజెపి నాయకులు



కుర్వగూడలో యోగాసనాలు వేస్తున్న యువకులు



యోగా ఆసనాలను చేస్తున్న న్యాయమూర్తి.



మేడ్చల్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన యోగా దినోత్సవం



చౌదరిగూడ ఎన్ఎన్ఆర్‌లో యోగా సాధన చేస్తున్న విద్యార్థులు

# యోగాతో ఆరోగ్యవంతం

### జిల్లెడు చౌదరిగూడ మండలంలో..

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 21,(ప్రభాతవార్త):** ప్రతి రోజు యోగా చేయడం వల్లన ప్రతతి ఒక్కరు ఆరోగ్యంగ ఉంటారని బీజెపి మండల అధ్యక్షుడు కుర్మయ్య అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని పెద్ద ఎల్కిచర్ల తదితర గ్రామాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్మయ్య మాట్లాడుతూ యోగా చేయడం వల్లన మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ప్రతి రోజు యోగా చేయడం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. యోగా వల్లన అనేక లాభాలు ఉన్నాయని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి, కార్యవర్గ సభ్యుడు కోనేరు శ్రీనివాస్, చిన్నయ్య, రాజు, హరీష్, బస్వరాజ్, లక్ష్మన్, లింగం తదితరులు పాల్గొన్నారు.

### శంకరపల్లి మండలంలో...

**శంకర్‌పల్లి, జూన్ 21 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండల కేంద్రంలో యువకులు, పెద్దలు, మహిళలు అందరు యోగా దినోత్సవ సబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు డా.సంపత్‌కుమార్ మాట్లాడుతూ మనిషి శారీరక, ఆధ్యాత్మిక కోణాలన్నింటిని సంయోగపరచి స్థిరమైన సంతృప్తికరమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించడానికి దోహదం చేసేది యోగా అని అన్నారు. ఈ సంబురాల్లో మిరియాల శ్రీనివాస్, కందూరి చంద్రకుమార్, ఎల్ఐసి సుధాకర్, మాశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**మహాలింగపురం గ్రామంలో :** శంకరపల్లి మండలంలోని మహాలింగపురం గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్, ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ మహాలింగపురం దోభీపేట్‌లో యోగా మాస్టర్ గిరి, మెడికల్ ఆఫీసర్ డా.టి.అనూష, డా.విజయ్ కుమార్, సర్పంచ్ మాణిక్‌రెడ్డి, ఎంపిటిసి యాదగిరి, శంకర్‌పల్లి మండల బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు మచ్చాన్నగారి రాఘవేందర్‌రెడ్డి, మంగళవారం చంద్రశేఖర్, భవాని మాణిక్యం, భిక్షపతి, జోషి టీచర్‌తో కలిసి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### కొత్తూర్ మండలంలో..

**కొత్తూర్, జూన్ 21, ప్రభాతవార్త :** తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ తిమ్మాపూర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగా గురువు, మాజీ ఎంపీటీసీ నరసింహాగౌడ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం కార్యక్రమం జరిగింది. అనంతరం యోగా ట్రైనర్ నరసింహాగౌడ్ మాట్లాడుతూ.... యోగా ప్రతిరోజు జీవనశైలిగా మార్చుకుని క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరు ఉదయం 45నిమిషాల సమయం కేటాయించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండగలరని, అంతర్జాతీయ యోగా దినోత్సవ యొక్క విశిష్టతను, అలాగే ప్రతిరోజు యోగాభ్యాసం వల్ల కలిగే ప్రయోజనాలను మనిషి శారీరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా, సామాజికంగా, ఆధ్యాత్మికపరంగా పరిణితి సాధించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ ఏబీ రవిశంకర్, సంతోష్, ప్లాంట్ సిబ్బంది ఉన్నారు.

### షాబాద్ మండలంలో..

**షాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** యోగాతో ప్రతి మనిషికి శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఆయురారోగ్యాలు కలుగుతాయని బీజేవైఎం మండల అధ్యక్షుడు దాదె మహేష్ తెలిపారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో కుర్వగూడ గ్రామంలో చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా అందరూ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈకార్యక్రమంలో యువకులు, గ్రామస్థులు, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

### తాండూరు పట్టణంలో..

**తాండూరు, జూన్ 21, ప్రభాతవార్త :** ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని తాండూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శివలీల అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తాండూరులో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూరులో సివిల్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి శివలీల న్యాయవాదులతో కలిసి యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. మన జీవనయానంలో యోగా ద్వార మానసిక ఒత్తిడిలు దూరమవుతాయని, ప్రతిరోజు యోగాను సాధన చేసినట్లయితే ఎలాంటి రోగాలు దరిచేరవని అన్నారు. యోగాతో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. యోగా ద్వారానే మానసిక ప్రశాంతత, ఆత్మ విశ్వాసం పెంపొందుతుందన్నారు. యోగాను ప్రతిరోజు సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మఠం చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాదులు గుండప్ప, విశ్వనాథ్, బి.రవికుమర్, నరేందర్‌సింగ్ ఠాకూర్, కోర్టు సిబ్బంది అర్చన, మోహన్, నర్సింలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ మండలంలో..

**మేడ్చల్, జూన్ 21, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మేడ్చల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమంలో పలు ఆసనాలు, ప్రాణాయామం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, ఎంపిడిఓ పద్మావతి, తహసీల్దార్ సరిత, యోగ ట్రైనర్ కిషోర్, ప్రవీణ, జిల్లా పరిషత్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, హస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

**పట్టణంలో....**

మేడ్చల్ పట్టణంలోని శ్రీనివస్ కళ్యాణ మండపంలో పతంజలీ యోగ సమితి, హరే కృష్ణ సేవ సమాజ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి రాష్ట్ర కమిటి సభ్యుడు కిషోర్, హేరే కృష్ణ సేవ సమాజ్ అధ్యక్షుడు లక్ష్మణ్, సభ్యులు, యోగ శిక్షకులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మండలంలో

**ఘట్‌కేసర్, జూన్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సమీపంలోని నల్ల నర్సింహ్మారెడ్డి అటానమస్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యోగ డే సందర్భంగా యోగ క్లబ్ కన్వీనర్ డాక్టర్ జనార్ధనరాజు ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలను సాధన చేశారు. ఈసందర్భంగా కళాశాల డైరక్టర్ డాక్టర్ సివి.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రపంచ దేశాలలో యోగ చేస్తున్నారని విశేష ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు యోగ చేయడం ద్వారా చదువులో ఒత్తిడి తగ్గించి మానసిక ప్రశాంతత కల్గుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఫార్మసీ డీన్ డాక్టర్ చిన్నాల క్రిష్ణమోహన్, మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

**రొటర్‌డ్యామ్‌లో ..** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని రొటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం యోగాడే, మ్యూజిక్ డేలను ఘనంగా నిర్వహించారు. టీచర్లు, విద్యార్థులతో శిక్షకులు యోగాసనాలు చేయించి మానసిక, శారీరక, ఆధ్యాత్మిక ప్రయోజనాలను తెలియజేశారు. యోగా డే సందర్భంగా ఏసంవత్సరం ఐక్యరాజ్యసమితి 'వసుదైక కుటుంబం' అనే నినాదాన్ని తీసుకుందని దీనిని ప్రతిభంబించేలా రొటర్ డ్యామ్‌లో విద్యార్థులకు పలు యోగాసనాలను, వాటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. యోగ ద్వారా మన శక్తి మరింత సమర్ధవంతంగా ఉలా ఉపయోగించాలో పలు ఆసనాల ద్వారా నేర్పించారు. అనంతరం మ్యూజిక్‌డే సందర్భంగా పాఠశాలలో పాటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంగీతానికి ఎల్లలు, హద్దులు లేవని చాటి చెప్పారు. విద్యార్థులు హుషారుగా పాడిన పాటలకు అందరూ మైమరచిపోయారు. లాంగెస్ట్ డే సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శన అందరికి ఎన్నో ఆసక్తికరమైన విషయాలను తెలియజేసింది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ రూపారెడ్డి మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృడంగా మారుతారని, సంగీతంతో ఒత్తిడి దూరం అవుతుందని, యోగాను ధైనంధిత జీవితంలో భాగం చెయ్యాలని ఆమె సూచించారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ వాగ్దానం... 24 గంటల్లో జీవో : మంత్రి సబితాఇంద్రారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 21, (ప్రభాతవార్త) :** హరితహారం సందర్భంగా సోమవారం తుమ్మలూరు సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా 24 గంటల్లోనే 33/11 కేవీ ఇండోర్ సబ్‌స్టేషన్‌కు 7 కోట్ల నిధులు విడుదల చేస్తూ జీఓ జారీ. రెండవ రోజు బుధవారం శంకుస్థాపన చేసి రికార్డు సృష్టించిన మంత్రి సబితాఇంద్రారెడ్డి . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అడిగిన వెంటనే మహేశ్వరం నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ కళాశాలతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలకు 15 లక్షల చొప్పున రెండు మున్సిపాలిటీలకు 25 కోట్ల చొప్పున, రెండు కార్పోరేషన్లకు 50 కోట్ల చొప్పున తుమ్మలూరు గ్రామానికి కోటి రూపాయలతో తెలంగాణ దశాబ్ది కమ్యూనిటీ హాల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాధాలు తెలిపారు. తుక్కుగూడ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న పరిశ్రమలకు తోడుగా ఫార్మా సిటీ ఏర్పాటు, ఫ్యాబ్ సిటీతో పాటు ఫాక్స్‌కాన్ సంస్థ 9 నెలల్లో ఏర్పాటు కానుండటంతో లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయని, పెద్ద ఎత్తున కుటుంబాలు ఈ ప్రాంతంలో నివాసం ఉండే అవకాశం ఉన్నందున భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఎయిర్పోర్ట్ వరకు నిర్మించనున్న మెట్రోను ఈ ప్రాంతానికి విస్తరించాలని కోరిన వెంటనే అంగీకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నాడు ట్రాన్స్‌ఫర్మర్స్ చెడిపోతే చందాలు వేసుకొని రైతులు ట్రాక్టర్లలో వేసుకొని బాగుచేయించేవారని నేడు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ ప్రభుత్వం నాణ్యమైన కరెంటు అందిస్తుందని అన్నారు. వెంటనే విద్యుత్ నియంత్రికలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. గతంలో ఒక ప్రభుత్వం వాగ్దానం చేస్తే మరో ప్రభుత్వం శంకుస్థాపన, ఆ తర్వాత ప్రభుత్వం



శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, తదితరులు.

పూర్తి చేసేదని, లేకుంటే ప్రతిపక్షాలు శిలాఫలకల వద్ద మొక్కలు నాటి నిరసన తెలిపే వారని, కానీ వాగ్దానాన్ని 24 గంటల్లో జీవో 48 గంటల్లో శంకుస్థాపన చేసి నెల నుంచి రెండు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకోవటం గొప్ప విషయమని ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే సాధ్యం అవుతుందన్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణంలో ఆయా గ్రామాల ప్రజలకు విద్యుత్ సమస్య తిరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయనంద్‌గుప్త, జడ్పీ ఛైర్ పర్సన్ అనితారెడ్డి, ఎంపీపీ రఘుమారెడ్డి, జడ్పీటీసీ జంగారెడ్డి, వైస్ ఎంపీపీ సునీత అంధ్యానాయక్, మార్కెట్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సర్పంచు సురేఖకరుణాకర్‌రెడ్డి, సీఈ, ఎస్‌ఈ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

### -రెండు మండలాల వారికి 90 కుట్టు మిషన్లను పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట, జూన్ 21, ప్రభాతవార్త**

శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల మహిళలకు 90 కుట్టు మిషన్లను శిక్షణ కోసం పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేటలోని రెడ్డిభవనంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగి కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ఆ తరువాత శామీర్‌పేట, మూడు చింతలపల్లి రెండు మండలాల గ్రామాల వారికి కుట్టు శిక్షణ కోసం కుట్టు మిషన్లను మహిళలకు మంత్రి మల్లారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మేడ్చల్ నియోజకవర్గంలో 4,500మంది వరకు భవన కార్మికులు ఉన్నట్లు కార్మికశాఖ గుర్తించినట్లు, ప్రస్తుతం 1500కుట్టుమిషన్లు నియోజకవర్గంలో పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల వారికి 90కుట్టు మిషన్లు అందజేస్తున్నట్లు వివరించారు. అయితే మూడు నెలల పాటు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్, కుట్టుమిషన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. దశలవారిగ మహిళా కార్మికులకు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మిషన్లు అందజేస్తామన్నారు. మహిళలకు ఆర్థికంగ భరోసా కల్పించటానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్ఎంపిపి సుజాత, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, స్థానిక గ్రామ ఉపసర్పంచు ఎన్.రమేశ్, మండల రైతు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు అశోక్, ఇందిర, డైరక్టర్ భూమిరెడ్డి, వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, పలువురు వార్డుసభ్యులు, ఆయా మండలాల పలు గ్రామాల సర్పంచులు.ఎంపిటిసిలు, మండల నాయకులు వి.వెంకట్‌రెడ్డి, ఎండి అప్జల్‌ఖాన్, వి.నర్సింహ్మారెడ్డి, బి.నర్సింహ్మారెడ్డి, నేషనల్ అకాడమీ కన్‌స్ట్రక్షన్ నుంచి లచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తులు రాత్రి వెళల్లో నిద్రించేందుకు చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి స్వంత నిధులు 22 లక్షల రూపాయాలతో నిర్మించే షెడ్డుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజులు బుదవారం భూమి పూజ చేశారు. (చేవెళ్ల - ప్రభాతవార్త)

## జిల్లా డిప్యూటీ అధికారి వేణుగోపాల్‌రెడ్డికి నివాళి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 21, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో పనిచేసే జిల్లా డిప్యూటీ ఎక్స్‌టెన్షన్ అండ్ మీడియా ఆఫీసర్ కె.వేణుగోపాల్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన అందరిని కలవరపర్చింది. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో కె.వేణుగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పలువురు అధికారులు పూలమాల వేసి మౌనం పాటించి నివాళులు అర్పించారు. అయితే బుధవారం తెల్లవారు జామున ఈస్ట్‌కోస్ట్ రోడ్డు, పాండిచ్చేరి మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు వేణుగోపాల్‌రెడ్డి అక్కడిక్కడే మృతిచెందారని, అతని చిన్న కుమారుని పరిస్థితి కూడ విషమంగ ఉందని, అతని భార్య, పెద్ద కుమారుడు పాండిచ్చేరి హాస్పిటల్‌లో చికిత్సలో ఉన్నట్లు తెలిపారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురికావటం అందరిని కలవరపర్చిందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో వేణుగోపాల్‌రెడ్డి మృతిచెందటం అందరిని కలతకు గురిచేసింది. మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వేణుగోపాల్‌రెడ్డికి శ్రద్దాంజలి ఘటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు అధికారులు, సిబ్బంది కోరుకున్నారు. వేణుగోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వేణుగోపాల్‌రెడ్డి ఆకస్మికమరణం కలచివేసిందన్నారు. ఆయన మృతి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులు కోలుకోవాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో విధి నిర్వాహణలో ఉత్సాహంగ పనిచేసే వారని తీర్చలేని లోటు అని ఆయన అన్నారు. డిఎంఅండ్‌హెచ్‌ఓతో పాటు ప్రోగ్రామ్ అధికారులు, మినిస్ట్రీరియల్, ఎంఎచ్‌ఎం, డెమో, సబార్డినేట్ సిబ్బంది, డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని మౌనం పాటించి నివాళులు అర్పించారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు..రిమాండ్‌కు తరలింపు

**కొడంగల్, జూన్ 21ప్రభాతవార్త :** కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో ఈనెల 19న రాత్రి గ్రామానికి చెందిన దేవిగారి నాగరాజు(35) హత్య కేసులో 4గురు నిందితులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శంకర్, ఎస్సై రవిగౌడ్‌లు తెలిపారు. హత్య కేసుకు సంభందించి సీఐ కథనం మేరకు వివరాల్లోకి వెళితే..రుద్రారం గ్రామానికి చెందిన దేవిగారి నాగరాజు(35) కుటుంబ సభ్యులకు గ్రామంలోని నాగారంకు వెళ్ళే రోడ్డు పక్కనే గల సర్వేనెంబర్ 371లో 9 ఎకరాల పొలం ఉంది. సదరు పొలం మృతుడు నాగరాజు తండ్రి బోనప్ప పేరుపై ఉంది. అట్టి పొలంలో నాలుగున్నర పొలంలో బిచ్చప్ప కుటుంబ సభ్యులు కాస్తులో ఉన్నారని తెలిపారు. అట్టి నాలుగున్నర ఎకరాల పొలంను నిందితులైన దేవిగారి శేఖర్, ప్రభుదాస్ అలియాస్ దేవిగారి ప్రభాకర్, శ్యామసన్ అలియాస్ దేవిగారి విజయ్‌కుమార్, సునీల్ అలియాస్ దేవిగారి సునీల్‌కుమార్‌లు తమ పేర్ల మీద చేపించమని మృతుని కుటుంబ సభ్యులను అడగడంతో వారు సమ్మతించలేదు. ఇదే విషయమై పలుమార్లు ఇరువురి కుటుంబాల మద్య గొడవలు చోటుచేసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఈనెల 19న రాత్రి 9గంటల ప్రాంతంలో మృతుడు నాగరాజు తన భార్య శాంతమ్మ, కుమారుడు జశ్వంత్‌లతో కలిసి ఇంటి పనుల నిమిత్తం పొలంలో కోయించిన వేపచెట్టు మొద్దులు, కట్టెలను వారి ట్రాక్టర్‌లో వేసుతండగా అదే సమయంలో అక్కడికి నిందితులు ట్రాక్టర్‌లో గొడ్డళ్ళు, కత్తులు తీసుకొని వెళ్ళి మృతుడు నాగరాజుతో భూమి, చెట్ల విషయంలో గొడవపెట్టుకున్నారని తెలిపారు. అంతటితో అగకుండా మృతున్ని గొడ్డళ్ళు, కత్తులతో కొట్టి పంచడం జరిగిందని సీఐ తెలిపారు. సంఘటనల అడ్డుకోబోయిన మృతుని భార్య శాంతమ్మ, కుమారుడ జశ్వంత్‌లను పక్కకు తోయడం జరిగిందన్నారు. సంఘటనపై మృతుని భార్య శాంతమ్మ పిర్యాదు మేరకు సమగ్ర దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## ప్రచారం ఎక్కువ పని తక్కువ

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 21, (ప్రభాతవార్త) :** విద్యా వ్యవస్థపై మంత్రి సబితాఇంద్రారెడ్డి ఉత్త ప్రగల్భాలు పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మా అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన బడి మన బస్తీ ఆర్భాటాలతో మన ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. సుమారు 50 శాతం పాఠశాలలను ఏలాంటి మరమ్మత్తులకు నోచుకోని దుస్థితి. కేవలం దాతల సహకారంతో స్థానిక పాఠశాలలు కాలం వెలబుచుతున్నాయన్నారు. మరో వైపు ప్రభుత్వం కోట్ల నిధులు కేటాయించామని గొప్పలు చెబుతున్నారని, పాఠశాలల్లో సుమారు ఇరవై వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 9 ఏళ్ల నుంచి ఇప్పటి వరకు ఎలాంటి రిక్రూట్మెంట్ లేదని ఆయన ఆరోపించారు. 15000 వేల జీతంతో పనిచేసే విద్యా వాలంటీర్లను తొలగించారని ఆయన మండి పడ్డారు. మరో వైపు మండలానికి ఒక ఏంఈఓ, జిల్లా జోన్లో ఒక డీప్యూటీ డీఈఓ ఉండాలి ఏళ్ల తరబడి అవన్నీ ఖాళీగానే ఉన్నాయన్నారు. ఆ కారణంగా ఒకవైపు బోధన లేదు, మరో వైపు పర్యావేక్షణ లేదు. హైదరాబాద్‌లో మినహా జిల్లాలలో ఉద్యోగుల జీతభత్యాలు సమయానికి అందడం లేదు. త్రిబుల్ ఐటీ బాసర ఐటీ పాఠశాలల్లో వరస ఆత్మహత్యలు ఆందోళనలు లీకేజీలతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ దివాలాగా మారిందని ఆయన అన్నారు. సర్కారు బడులను కార్పోరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దుతామన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి క్షేత్రస్థాయిలో కనీస సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ హయాంలో విద్యా వ్యవస్థలకు ఏమీ చేయలేదని అనడం సబితా ఇంద్రారెడ్డికి సిగ్గుచేటు అని అన్నారు.

## మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిలకి అమరవీరుల స్థూపాన్ని తాకే అర్హత లేదు

### -బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి పెద్ది అంజయ్య

**వికారాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** మంత్రి జాబితా రెడ్డికి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డికి అమరవీరుల స్థూపాన్ని తాకే అర్హత లేదని బీఎస్పీ వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జి పెద్ది అంజయ్య మండిపడ్డారు. బుధవారం ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన వికారాబాద్ ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు కురిపించి, రకరకాల ఆంక్షలు విధించారరని గుర్తు చేశారు. ఉద్యమం చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన వారిపై కేసులు పెట్టించి ఉద్యమకారులను జైళ్లలో బందించి కోర్టుల చుట్టూ తిప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో 1200 మంది అమరులు కావడానికి ప్రధాన కారకులైన వీరు అమరుల స్థూపాన్ని తాకితే వారి ఆత్మలు ఘోషిస్తాయని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాల ౧ ఫణంగా పెట్టి ఉద్యమించిన వారికి బీఆర్ఎస్ పార్టీలో కనీస ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధన ఉద్యమకారులతోనని, ప్రస్తుతం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో ఉద్యమకారుల ౧ పట్టించుకునే నాధుడే లేదని వాపోయారు. 9 సంవత్సరాల కాలంలో వికారాబాద్‌కు ఒరగబెట్టిందేమిలేదని, ఎన్నికలు సమీపిస్తున్నాయన్న ఆలోచనతో మరొక్కసారి వికారాబాద్ ప్రజల ౧ మోసం చేసి గెలవలనే కుట్రలో భాగంగానే ఇప్పుడు వికారాబాద్ పట్టణంలో అమరవీరుల స్తూపం నిర్మించారని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాల ౧ పట్టించుకోకుండా ఇలాంటి అర్థం పర్థం లేని ఆడంబరాలతో వికారాబాద్ అభివృద్ధి కాలేదని ఉద్ఘాటించారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే అమరవీరుల కుటుంబాలకు సరైన న్యాయం చేకూరుతుందని అన్నారు.

## మండల సమాఖ్యలో ఆపరేటర్ ఉద్యోగానికి దరఖాస్తు

**ఘట్‌కేసర్, జూన్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల మహిళా సమాఖ్యలో అకౌంటెంట్/ కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఖాళీగా ఉందని సమాఖ్య అధ్యక్షురాలు, డిఆర్‌డిఏ ఎపిఎం తావుర్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా సమాఖ్య లోని కార్యాలయంలో పనిచేయుటకు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన కంప్యూటర్ పరిజ్ఞా నం కల్గిన మహిళలు ఆపరేటర్ ఉద్యోగానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 22 వ తేదీ ఉదయం 11 గంటల లోగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన ఉన్న ఎంఎంఎస్‌లో 9705692025, 9849909305 నంబర్లకు సంప్రదించాలని ఎపీఎం తెలిపారు.

## శతాధిక వృద్ధురాలి మృతి

**కొడంగల్, జూన్ 21ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణానికి చెందిన శతాధిక వృద్దురాలు పద్మావతిజోష్యి(100) మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథ నం మేరకు పట్టణంలోని బ్రహ్మణవాడీకి చెందిన పద్మావతి జ్యోషి (07.06.1923) జన్మించిన ఆమె ఇటీవలే ఈనెల 7న కుటుంబ సభ్యుల సమక్షంలో శతదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎంతో హుషారుగా ఉండే అమె గత నాలుగు రోజులుగా అస్వస్థతకు గురైన అమె మంగళవారం రాత్రి మృతిచెందడం జరిగిందన్నారు. మృతిచెందిన శతాధిక వృద్దురాలు పద్మావతికి కూతురు, మనువళ్ళు, మనువరాళ్ళు ఉన్నారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని స్మశానవాటికలో అమె అంత్యక్రియలు నిర్వహించారు.

### ఔషద పదార్థాలు, సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు కృషి

శామిర్‌పేట జూన్21, ప్రభాతవార్త : స్మార్ట్ సైన్స్‌ని ఉపయోగించి అధిక పనితీరును చూపించే పదార్థాలు జీవితాలను మెరుగుపరిచే పరిష్కారాలను రూపొందించే క్రోడా ఇంటర్నేషనల్ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో తన కొత్త గ్లోబల్ టెక్నికల్ సెంటర్‌ను ప్రారంభించింది. లైఫ్ సైన్సెస్ కోసం అధిక పనితీరు కలిగిన ఔషద పదార్థాలు సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు క్రోడా నిరంతర నిబద్ధతలో ఈ పెట్టుబడి ఒక భాగం కాగా, జీవితాలను మెరుగుపరచేందుకు స్మార్ట్ సైన్స్‌ను ఉపయోగించాలనే కంపెనీ ఉద్దేశ్యాన్ని బలోపేతం చేస్తుందని వెల్లడించింది.

# వార్త వార్తకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు (చేవేళ్ళ మండలం)

## ఇందిరమ్మ రాజ్యంతోనే ...ఇంటింట సౌభాగ్యం

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు యాదవ్**



కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

**నందిగామ జూన్21,ప్రభాతవార్త :**

గరీబీ హటావో పథకం ద్వారా నిరుపేదలకు కూడు,గూడు గుడునిచ్చి ఎంతో మంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు పంచిన దివంగత మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ రాజ్యం రావాలంటే కార్యకర్తలు సైనికుల వలే పని చేయాలని నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు యాదవ్ జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణలు, పిలుపునిచ్చారు.బుధవారం నందిగామ మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టెల రాములు అధ్యక్షతన బూత్ కమిటీ సభ్యులను నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ....కేంద్రంలో బిజెపి ,రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు అవలంబి స్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల వద్దకు తీసుకెళ్లా లని సూచించారు.రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ,శాంతి భద్రతలు క్షీణించి అమాయకుల ప్రాణాలు గాల్లో కలుస్తున్న పట్టించుకునే దిక్కే కరువైందన్నారు.టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సారథ్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దారని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు దగ్గరపడుతున్నాయని,ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా విజయం దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశని ర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కుందారం వెంకట్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కో కన్వీనర్ బొమ్మగల నర్సింహ్మా,ఎపూరి ఆనందం,ఉమ్మెంతాల అంతయ్య,జిల్లెల మనోజ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,తడకల జంగయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

**తలకొండపల్లి జూన్21,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రం నుంచి వెల్జాల్ వరకు గత ఐదు సంవత్సరాలుగా కల్వర్టులు మరియు రోడ్డు పనులు పూర్తి చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలయపన చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.బుధవారం రోడ్డు నిర్మా ణం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల బస్టాండ్ నుంచి కల్వర్టు వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత వల్ల కల్వర్టు లు అసంపూర్తిగా ఉన్నాయని ఈ కల్వర్టుల దగ్గర వాహనాలు చాలా ఇబ్బందికరంగా మారిందని పొలాలకు వెళ్లే రైతులు కూడా చాలా ఇబ్బం దులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే రోడ్డు పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి దేవిడ్,తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యాదివస్ వేడుక

**మొయినాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశా బ్ది ఉత్సవాల్లో భాగంగా వికారాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యాదివస్‌ను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం సమీపంలోని ఎత్బార్‌పల్లి గ్రామం వరకు విద్యార్థినులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతిని, అభివృద్ధిని తెలిపే విధంగా ప్లకార్డులను ప్రదర్శించారు. కళాశా లను మామిడి తోరణాలు, పూల మాలలతో అలంకరించారు. తెలంగాణ సాహిత్యంపై వచ్చిన గ్రంథాలపై విస్తృతమైన చర్చ జరిపారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎత్బార్పల్లి గ్రామ సర్పంచ్ నవనీత ముఖ్య అతిథిగా విచ్చేశారు. సర్పంచ్ జ్యోతి ప్రజ్వలన చేయడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త రాజు, సొసైటీ కార్యాలయ అధికారి వాణి, కాలేజీ ప్రిన్సిపాల్ డా.కె.శ్రీని వాస్ శర్మ పాల్గొని ప్రసంగించారు.గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

## గ్రామాలు అభివృద్ధిపథంలో దూసుకుపోతున్నాయి

**- మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



మీర్జాగూడలో బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**శంకర్‌పల్లి, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల రూపు రేఖలు మారిపోయాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపా రు. పిడబ్ల్యుడి రోడ్డు నుంచి జన్వాడ వరకు, జన్వాడ నుంచి మిర్జాగూడ వరకు రూ.7 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో నిర్మించతలపెట్టిన బిటి రోడ్డు పనులకు బుధవారం ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోవర్థన్‌రెడ్డి, జడ్పీటిసి గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధ ర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, సర్పంచ్‌లు గౌడచర్ల లలిత నరసింహ, రవీందర్‌గౌడ్, పొడవు శ్రీనివాస్, ఎంపిటిసిలు ప్రవళిక వెంక టరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మొయినాబాద్ మండలంలో..

**మొయినాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పేద పిల్లలకు వసతి కల్పించాలనే ఉద్దేశ్యం తో చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం ఎంతో గొప్పదని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మొయినాబాద్ మండలంలోని పలు పాఠశాలలను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి మంత్రి బుధవా రం సందర్శించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అజీజ్‌నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రారంభోత్సవంలో పాల్గొని బడిబాట కార్యక్రమా న్ని విజయవంతం చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం చిలుకూరు బాలాజీ ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మ మొయినాబాద్ ఎంపిపి గునుగు ర్తి నక్షత్రం జెవంత్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, జడ్పీటిసి కాలె శ్రీకాంత్, సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ల్యాబ్ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శంకర్‌పల్లి బాలికల హాస్టల్‌లో ల్యాబ్ భవన నిర్మాణానికి విద్యాశాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ల్యాబ్ భవన నిర్మాణానికి స్థానిక ఎ మ్మెల్యే కాలె యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నా యక త్వంలో విద్యా రంగం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రతి పాఠశాల లో సౌకర్యాల కల్పనకు కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నారని అన్నారు.

### విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**షాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని షాబాద్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై మహేశ్వర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## జయశంకర్ శ్వాస ఉన్నంత వరకు రాష్ట్రమే ఊపిరిగా బ్రతికారు : ఎమ్మెల్యే



జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

**షాద్‌నగర్, జూన్ 21, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రమే ఊపిరిగా ఆచార్య జయశంకర్ తన శ్వాస ఉన్నంత వరకు బ్రతికారని, ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న జయశంకర్ విగ్రహానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, ఉద్యమ నాయకురాలు రాజ్యలక్ష్మీ, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకన్న, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌తోనే తెలంగాణ సస్యశ్యామలం : మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

**చేవెళ్ళ, జూన్ 21, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాల తోనే తెలంగాణ సస్యశ్యామల మైందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవరణ దశాబ్ది ఉత్తవాల్లో భాగంగా సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించేందుకు పల్లె పల్లెకు రత్నమన్న కార్యక్రమం లో బాగంగా బుదవారం జాలగూడ, సాయిరెడ్డిగూడ,గుండాల,లక్ష్మీగూడ గ్రామాలల్లో పర్య టించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని పలురిస్తూ ప్రభుత్వ పథకాలను వివరించా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలంగాణ ప్రభుత్వం రావడం ఖాయమని, మళ్లీ సిఎంగా కెసిఆర్ ప్రమాణం చేయడం తద్యమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని 9 సంవత్సరాలల్లో తెలంగాణలో సిఎం కెసిఆర్ చేసిన చూపించారన్నా రు. గ్రామాలల్లో ప్రజలు తెలంగాణ ప్రభుత్వంకు బ్రహ్మారథం పలుకుతున్నారన్నారు.

## తెలంగాణలో దేవాలయాలకు మహర్ధశ : తహసీల్దార్ రమేష్ కుమార్

**కొందుర్గు, జూన్ 21, (ప్రభాతవార్త) :** ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాతా దేవాలయాలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం మహర్ధశ కల్పించిందని తహసీల్దార్ రమేష్‌కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక లక్ష్మీ నర్సింహ్మా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక తహసీల్దార్ రమేష్‌కుమార్ హాజరై మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత దేవాల యాలన్నింటిని దీప దూప నైవేద్లాకు డబ్బులను సమకూర్చిందన్నారు. దేవాలయలాభివృద్ధికి పెద్ద పీట వేసి నిధులు కేటాయించి పునరుద్దరించటం జరిగిందన్నారు. తెలంగాణ బతకమ్మకు అతర్జాతీయంగా ఖ్యాతి వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికంగా ఎంతో పురోగతి సాధించిందని ప్రజలు సమాఖ్య రాష్ట్రంలో పరిస్థితి ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధిని గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, ఎంపీడీఓ ఆంజనేయులు, సర్పంచు ఆదీలక్ష్మీ, చైర్మన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత భూములను పంచాయతి భవనానికి గుంజుకోవడం సిగ్గుచేటు : సిపిఎం



**తాండూరు టౌన్ జూన్20,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత కులానికి చెందిన మల్లేష్ భూమిని అన్యాయంగా పంచాయతీ భవనం కోసం గుంజుకోవడం సిగ్గుచేటని సిపిఎం నాయకులు పేర్కొన్నారు.బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాండూరు మండలం గోనూర్ గ్రామంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుల శ్రీనివాస్ సిపిఎం నాయకులతో కలిసి పంచాయతీ భవన నిర్మాణానికి తీసుకున్న భూమిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మోసం చేస్తూ దళితుల దగ్గర ఉన్న భూములను గ్రామపంచాయతీ భవనాల కోసం స్మశాన వాటిక కోసం ,డంపింగ్ యార్డు కోసం గుంజుకోవడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు.ఇలాంటి అక్రమాలను అన్యాయాలను అరికట్టకపోతే తాండూరు తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సతీష్ ,శ్రీనివాస్,బాధితుడు మల్లేష్,గ్రామ ప్రజలు శివకుమార్, బాలప్ప వెంకటేష్ ,వెంకటప్ప,మున్నప్ప,తదితరులు పాల్గొన్నారు.




## మల్కపూర్ అంబేద్కర్ సంఘం ఎన్నిక

**చౌడాపూర్ జూన్21, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామం,మండల అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామ నూతన అంబేద్కర్ యువజన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కొస్గి తిరుపత య్య,ఉపాధ్యక్షుడిగా గోవర్ధన్,ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్యను ఎన్నుకున్నారు.గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో మంచి క్రమశిక్షణ తో,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ అభివృద్ధి చెందాలని కమిటీ సభ్యులకు పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల నాయకులు నాగని వెంకట రాములు,తుప్పలి వెంకట రాములు,మొగులయ్య,మండల ప్రదాన కార్యదర్శి కుమార్,శ్రీనివాస్,విజయ్ కుమార్,మహేష్,పాల్గొన్నారు.






